## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 114

# గొర్రెపిల్ల మరియు పావురము నడిపించబడుటకు లేక తప్పుగా నడపబడుటకు..

## The Lamb and Dove - To Be Led or Misled

మత్తయి 3:16-17, "యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలో నుండి ఒడ్డునకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరువబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తల మీదికి వచ్చుట చూసెను. మరియు ఇదిగో ఈయనే నా ప్రియకుమారుడు, ఈయన యందు నేను ఆనందించుచున్నానని ఒక శబ్దము ఆకాశమునుండి వచ్చెను." కీర్తనలు: 78:52-53, "అయితే గొఱ్ఱెపిల్లవలె ఆయన తన ప్రజలను తోడుకొని పోయెను. ఒకడు మందను నడిపించునట్లు అరణ్యములో వారిని నడిపించెను. వారు భయపడకుండా సురక్షితముగా నడిపించెను. వారి శత్రువులను సముద్రములో ముంచివేసెను".

అదే కీర్తనలో పదునాల్గవ వచనములో మనము చదువుతాము, "పగటివేళ మేఘములో నుండియు రాత్రిఅంతయూ అగ్ని ప్రకాశములో నుండియు ఆయన వారికి తోవ "చూపెను", మరియు మనకు తెలుసు, వారిముందు వెళ్ళిన ఈ మేఘము అగ్నిస్తంభమై యున్నది. (సంఖ్యా 14:14), అది అభిషేకమైయుండెను, మేఘము ప్రత్యక్ష గుడారము మీద నిలిచియున్నంతవరకు, మోషే ప్రత్యక్ష గుడారములోనికి వెళ్ళలేకపోయెను, మరియు దేవుని యొక్క మహిమ గుడారమును నింపివేసెను. మరియు ఆ మేఘము ప్రత్యక్ష గుడారము మీద నుండి పైకి తీసివేయబడినపుడు, ఇశ్రాయేలు ప్రజలు వారి ప్రయాణములంతటిలో ముందుకు సాగిరి. ఏలయనగా ప్రభువు యొక్క మేఘము పగటివేళ ప్రత్యక్ష గుడారము పై యుండెను, రాత్రివేళ అగ్నిస్తంభముగా, ఇశ్రాయేలు ఇంటివారందరి ఎదుట, వారి ప్రయాణములంతటిలో వారితో యుండెను (నిర్గమ 40:34-38).

దేవుడు మొదటిగా మానవునికి ప్రత్యక్షమైనప్పుడు, అది అగ్నిస్తంభములో యై యుండెను, ఆ అరణ్యములో యున్న అగ్నిస్తంభము లోగోస్ యై యున్నదని

ప్రతి బైబిలు పాఠకునికి తెలియును– ఆయనే నిబంధన దూత, అదే క్రీస్తుయై యున్నాడు: "అబ్రహామునకు ముందే నేనన్నాను! నేను (జరుగుచున్న కాలము, తె॥తే॥దారుడు), అనగా ఆయనే యై యున్నాడు".. అది పరిశుద్ధతలో యున్న దేవుడు, కనీసము ఒక మనిషి ఆ పర్వతమును ముట్టుకొన్నను దానిని బట్టి అతడు చావవలసి యుండెను (నిర్గమ 19:1–25).

అగ్నిస్తంభము ఆత్మయొక్క రూపములో యున్నది, అదే మనుష్య కుమారునిపై యున్నది (మత్తయి 3:16–17), మరియు ఇప్పుడు, మనుష్యకుమారులను అభిషేకించుటకు, అది ఎలా యుంటుందని, ఆయన సరిగ్గా ఖచ్చితముగా చెప్పి యున్నాడో, ఆ పరిచర్యను తిరిగి తెచ్చుటకు, శిరస్సు మిగిలిన శరీరమంతటితో ఏకము చేయుటకు తిరిగివచ్చియున్నది.

మొదట నిర్గమనములో ఆయన ఏమిచేసియున్నాడు? సహజమైన భూభాగము నుండి ఆయన మోషే ద్వారా వారిని బయటకు తీసుకొనివచ్చియున్నాడు. రెండవ నిర్గమ మునొద్ద రెండువేల సంవత్సరములక్రితము, ఆయనవారి ఆత్మసంబంధమైన స్థితిలోనుండి (యూదా మతము నుండి), పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మమునకు వారిని బయటకు తెచ్చెను, అది మనుష్యకుమారుని ద్వారా జరిగియున్నది. యేసుక్రీస్తు, వాక్యమే స్వయముగా, ఇప్పుడు ఆయన వారిని పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము నుండి తిన్నగా రానురాను ఆ గొప్ప వెయ్యేండ్ల పాలనలోనికి తెచ్చుచున్నాడు. ఆయన తనయొక్క ప్రజలను సంఘశాఖలలో నుండి బయటకు పిలిచి, తిన్నగా యేసుక్రీస్తు యొక్క సముఖములోనికి తెచ్చుచున్నాడు తిన్నగా యేసుక్రీస్తు యొక్క సముఖములోనికి తెచ్చుచున్నాడు– పరలోకపు భూభాగములోనికి తెచ్చుచున్నాడు. అది అదే క్రమముగుండా, అదే అగ్నిస్తంభమై యున్నాడు. ఏలయనగా దేవుడు అగ్నియై యున్నాడు. మరియు అగ్నిస్తంభము మాత్రమే ప్రవక్తను అభిషేకించియున్నది.

అదే అగ్నిస్తంభము, అదే అభిషేకించబడి ఆత్మ, మనలను వాగ్దానభూమి యొద్దకు నడిపించుచున్నదని, మనము తప్పక తెలుసుకోవాలి. ఓ, ప్రభువుకు స్తోత్రము! మనకు పాఠ్యపుస్తకములేదు, మనలను కలుపు ఏ త్రాడునులేదు, కాని బైబిలే. మనకు నాయకుడు. లేడు, ఏ బిషప్పు లేదు, దేవుని యొక్క ఆత్మ తప్ప.

దేవునిపై సంపూర్ణముగా ఆధారపడుటకే మానవుడు సృజించబడ్డాడు. ఆ కారణమును బట్టియే మనము గొర్రెపిల్లలుగా లేక గొర్రెలుగా పోల్చబడియున్నాము. ఒక గొర్రె తనసుతాను. నడిపించుకొనలేదు. అది తప్పక నాయకుని కలిగియుండాలి, మరియు పరిశుద్ధాత్ముడు. తప్పక మనలను నడపాలి. ఈ విధానములోనే మానవుడు సృజించబడి యున్నాడు, మరియు దేవుడు ఆయన కార్యములన్నిటిని ఎంతో సామాన్యతలో చేసియున్నాడు, ఎందుకనగా సామాన్యులు దానిని గ్రహించ గలుగునట్లుగా, రోమా 8:14లో ఆయన వాక్యము చెప్పుట లేదా..

"దేవుని ఆత్మదేశ ఎందరు నడిపింపబడుదురో వారందరూ దేవుని కుమారులై యుందురు". మనము గొర్రెపిల్లలమా అని నన్ను నేను అడుగుతాను. ఒక గొర్రెపిల్ల విధేయతగా మరియు స్వార్ధము లేనిదిగా యుంటుంది. దానికి చెందినదేదో కనీసము దానిదని అది చెప్పుకొనదు, దానినుండి బొచ్చును తీయండి, అది ఎన్నడూ సణుగుకొనదు, దానికి కలిగి యున్న సమస్తమును, దానికికలిగిన సమస్తమును తన్నుతానే ఇచ్చివేసుకొంటుంది. అది ఒక నిజమైన విశ్వాసితో కూడా అది అలాగుననే యున్నది. నిజయైన విశ్వాసులు, వారు నిజమైనవారైనట్లైతే, వారు తమ్మును తాము త్యాగము చేసుకొంటారు. వారు ఈ లోకకార్యములకు దేనిని ఎక్కువగా ఇయ్యరు, కాని వారు వారికి కలిగిన సమస్తమును దేవునికి ఇస్తారు. క్రీస్తు పరిపూర్ణమైన గొర్రెపిల్లయై యున్నాడు.

ఈ దినమున నిజమైన విశ్వాసి యేసుక్రీస్తు యొక్క చిందించబడిన రక్తము క్రింద నిలబడతాడు, మరియు తన్నుతాను బలి అర్పణ గొర్రెపిల్లతో గుర్తింప చేసుకొంటాడు. అది యుండవలసినంత సంపూర్ణముగా యుంటుంది. మీరు చూడండి, పాతనిబంధనలో గొర్రెపిల్ల బలిఅర్పణగా వధించబడినది, మనము కలిగియున్న అత్యంత నిష్కపటమైన జంతువు, దేవుడు యేసుక్రీస్తును ఋజువు చేసినపుడు, ఆయనను ఒక గొర్రెపిల్లగా ఆయన హాజరు. పరిచాడు. మరియు దేవుడు తన్నుతాను గుర్తింపచేసికొన్నప్పుడు, ఆయన తన్నుతాను ఒక పావురము రూపములో హాజరుపర్చుకొనెను. పావురము పక్షులన్నిటిలో అత్యంత శుద్ధమైన నిష్కపటమైన పక్షి మరియు గొర్రెపిల్ల జంతువులన్నిటిలో అత్యంత శుద్ధమైన, నిష్కపటమైన జంతువు, అక్కడ మీరు చూస్తారు, యేసు యోహానుచేత బాప్తీస్మము పొందినపుడు,

బైబిలు చెప్పియున్నది, "దేవుని యొక్క ఆత్మ పావురమువలె ఆయన మీదికి ప్రకాశించుచూ "దిగివచ్చెను". అది ఒక తోడేలుయైయుంటే లేక ఏ యితర జంతువైన, గొర్రెపిల్ల యొక్క స్వభావము అప్పుడు దానితో సమ్మతించేదికాదు. అది గొర్రెపిల్లతోనే సాధ్యమైయున్నది. ఈ రెండు స్వభావములు ఏకముగా వచ్చియున్నవి. ఏలయనగా అవి ఒకదానితో ఒకటి సమ్మతిస్తాయి.

ఇప్పుడు నీవు ముందు నిర్ణయాన్ని చూడగలవా? ఆయన ఒక గొర్రెపిల్లగా జన్మించి యుండెను, ఆయన ఒక గొర్రెపిల్లగా ఎదిగెను, మరియు ఆయన ఒక గొర్రెపిల్లగా చనిపోయెను. అందుచేత వాక్యమును మరియు క్రీస్తును స్వీకరించ గలిగినది గొర్రెపిల్లవంటి ఆత్మయొక్క స్వభావము మాత్రమే. మిగిలినవి దానిని పొందుటకు ప్రయత్నము చేస్తాయి.

అయితే దేవునియొక్క ఆత్మను ఒక తోడేలు స్వభావముపై నీవు ఎలా యుంచగలవు? అది ఆగ్రహముతో మరియు ద్వేషముతో యుంటుంది, అక్కడ ఆయన జీవించలేదు. పరిశుద్ధాత్ముడు వెంటనే ఎగిరిపోతాడు పావురము దిగివచ్చి యున్నప్పుడు, అది గొర్రెపిల్లనుగాక, మరొక జంతువును కనుగొనియుంటే ఏమి సంభవిస్తుంది? అది ఎంత త్వరగా ఎగిరిపోవాలో అంతత్వరగా అది ఎగిరిపోయి వుంటుంది? అయితే అది సమ్మతించే స్వభావమును అది కనుగొనినపుడు, అప్పుడు ఒక ఐక్యత సంభవిస్తుంది. అప్పుడు పావురము గొర్రెపిల్లను నడుపుచున్నది. గమనించండి, అది వధించబడుటకు గొర్రెపిల్లను నడిపిస్తుంది. గొర్రెపిల్ల పావురమునకు విధేయతగా యున్నది. అది ఎక్కడికి నడిపించబడినప్పటికి లెక్కకాదు, అది వెళ్ళుటకు ఇష్టపడుతుంది.

పరి. యోహాను 10:27-29 మనము చదువుదాము:

"నా గొర్రెలు నా స్వరము వినును, నేను వాటిని ఎరుగుదును, అవి నన్ను వెంబడించును. నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా ఎ చేతిలోనుండి అపహరింపడు. వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికంటే గొప్పవాడు గనుక నా తండ్రిచేతిలో నుండి యెవడును వాటిని అవహరింపలేదు".

ఇది అద్భుతముగాలేదా? 1 నుండి 5 వచనములలో అదే అధ్యాయములో మనము చదువుతాము:

“గొర్రెల దొడ్డిలో ద్వారమున ప్రవేశింపక వేరొక మార్గమున ఎక్కువాడు దొంగయు దోచుకొనువాడై యున్నాడు. ద్వారమున ప్రవేశించువాడు గొర్రెల కాపరి. అతనికి ద్వారపాలకుడు తలుపు తీయును, గొర్రెలు అతని స్వరము వినును, అతడు తన సొంత గొర్రెలను పేరు పెట్టి పిలిచి వాటిని వెలుపలికి నడిపించునపుడెల్ల వాటికి ముందుగా నడుచును, గొర్రెలు అతని స్వరమెరుగును. గనుక అవి అతనిని వెంబడించును, అన్యుల స్వరము అవి యెరుగవు గనుక అన్యుని ఎంతమాత్రమును వెంబడింపక వానియొద్ద నుండి పారిపోవునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను”.

ఆయన గొర్రెలు ఆయనను మాత్రమే, ఆయన స్వరమును వెంబడిస్తాయి. మరియు ఆయన స్వరము ఆయన వర్తమానికుడైన ప్రవక్త ద్వారా మరలా బూర ఊదబడినది. ఎన్నుకొనబడినవారు ఏడవదూత యొక్క స్వరమును విని, సంఘశాఖలలో నుండి బయటకు వచ్చి, మతసంబంధమైన గందరగోళములో నుండి బయటకువచ్చి, ఈ ఘడియ యొక్క వర్తమాన మును, అగ్నిస్తంభమును వెంబడిస్తారు (ప్రకటన 10:7). ఎవ్వరూ ఏ దయ్యము, పాతాళ ములోని ఏ శక్తి ఆయన గొర్రెలను ఆయన చేతిలోనుండి లాగలేదు. ఓ, యేసు క్రీస్తులో ఎలాటి భద్రత మనకున్నది, మరియు యేసుక్రీస్తు వాక్యమై యున్నాడు! యేసు అన్నాడు. “నా గొర్రెలు నా స్వరము వినును, నీవంటావు.... నా స్వరము వినుటా?”. అదే ఆయన వాక్యమైయున్నది. “మనిషి రొట్టెవలన మాత్రముకాదు కాని దేవుని నోటినుండి వచ్చు ప్రతిమాట వలన జీవించును”. మీరు చూడండి, ముందుగా నిర్ణయించబడి వారు దానిని ఎరుగుదురు. వారు భిన్నమైన వాక్యమును లేక భిన్నమైన స్వరమును వినరు. ఎందుకు ముందుగా నిర్ణయించబడినవారు మోసగించబడరో నీకు కారణము తెలుసా? కారణమేమనగా, ఈ దినముకొరకు వాగ్దానము చేయబడిన వాక్యములో వారు ఎ ఒక భాగమైయున్నారు. వేరులలోయున్న ఆ జీవమువలె వారున్నారు. అది తన్నుతాను కాదనదు. ఈ నిర్ణీతమైన వాక్యము కాలములో వారు వాక్యమై యున్నారు. వారు మరొకరీతిగా యుండలేరు, మరొకదానిని వారు వినలేరు, మరియు వారికి అది తప్ప ఏదియు తెలియదు.

అందుచేత ఎన్నుకొనబడిన వారినిగూర్చి మనము చింతపడనవసరములేదు. వారు వారియొక్క పొరపాటు నుండి బయటకువచ్చి క్రీస్తులోనికి ప్రవేశిస్తారు. వారు సిద్ధపడతారు, మరియు ఎత్తబడుటకు సిద్ధమవుతారు. అలాగైతే ఈ మహిమకరమైన అంత్యకాలపు - వర్తమానము ద్వారా, మనము తిరిగి అసలైన వాక్యము నొద్దకు, గొర్రెపిల్లయొక్క స్వభావము నకు తిరిగి వస్తాము. ప్రతిమాట క్రిందకు ఇష్టపూర్వకముగా మనలను మనము అప్పగించు కొనుటద్వారా, దేవునియొక్క సంపూర్ణమైన వెలుగులో మనకాలములో అది బయలుపర బడిన విధానములో, ఈ మార్గములో మనము రక్తము క్రిందకు వస్తాము. అవును, అస్తమయకాలమున వెలుతురు కలుగుట, ఎంత అద్భుతమైన సంగతి!. (జెకర్యా 14:7) మరియు ఆయన, యేసుక్రీస్తు, పెండ్లికుమారుడు, దేవునివాక్యము, దేవునియొక్క గొర్రెపిల్ల కూడాయైయున్నాడు. అయితే పెండ్లికుమార్తె, పెండ్లి కుమారునిలో ఒక భాగమైయున్నది. గొర్రెపిల్ల యొక్క స్వభావము ఆమెలో యున్నది.

ఇప్పుడు మనము ఈ ఘడియ యొక్క వర్తమానమును వెంబడించుటకు ప్రయత్నము. చేసినట్లైతే, మనము తప్పక ఎడతెగకుండా క్రీస్తుయొక్క జీవములో నివశించవలసి యున్నది. అలాకాని యెడల, ఈ సంగతులను నీవు ఎరిగియున్నను, నీవు వాటిని చేయలేవు, మరియు ఎ నీవు ఫలములేనివాడవుగా మిగిలియుంటావు.

కేవలము వెనుక నిలబడి మనము మిగిలియుండలేము. మనమ ఆయనను ప్రతిరోజు, ప్రతి ఘడియ, మార్గములో వేయు ప్రతి అడుగుగుండా ఆయనను వెంబడించ వలెను. పైనుండి ప్రభువైన యేసుక్రీస్తు నుండి మనము నడువబడవలసి యున్నది. అలా కానియెడల, సంస్థలయొక్క జీవమును మనము జీవిస్తాము. ఎవరైతే ప్రతిదినము క్రీస్తును వెంబడించరోవారు ఆయనకు యోగ్యులుకారు.

అయితే ఒక తిరిగి జన్మించిన క్రైస్తవుడు తప్ప ఎవరును క్రీస్తును వెంబడించ లేరు. ఒక క్రైస్తవుడుగా యుండుట అనగా భావము క్రీస్తువలె యుండుట, ఆయన యొక్క ఆత్మను కలిగియుండుట,

ఇక్కడ ఒక గొప్ప పోలియున్నది, అయినా ఇంకనూ తెలియచేయబడి యున్నది; నీవు ఒక పందిని, ఒక గొర్రెపిల్ల అని పిలిచినట్లైతే, అది అప్పుడు ఒక గొర్రెపిల్ల అవుతుందా?

“నీవు ఇలా చెపితేబీ “నేను నిన్ను ఒక పందిగా పోషించుచున్నాను, అయితే నాకు ఒక గొర్రెపిల్ల కావాలి! నేను నిన్ను బయటకు తీసుకొనివెళతాను, నేను నిన్ను శుభ్రము చేసి నీ పండ్లను తోముతాను. నేను నీ తలను దువ్వి, నిన్ను ఈ విధానములో నీ నుండి ఒక గొర్రె పిల్లను తయారు చేస్తాను; నేను నీ మెడకు కెంపురంగుతో యున్న రిబ్బను కడతాను, మరియు ఇప్పుడు నీవు ఒక పందికి బదులుగా ఒక గొర్రెపిల్లగా మారతావు అని అంటే”; ఇప్పుడు నీవు దానితో అంటావు, ఒక చిన్న గొర్రెపిల్లా, ఓ చిన్న గొర్రెపిల్లా, అయితే అది ఇంకనూ గుర్రుగుర్రుమని శబ్దమును ఎడతెగకుండా చేస్తుంది. నీవు దానిని పందులదొడ్డిలోనికి విడిచి ఎ పెట్టినట్లైతే, అది మురికినంతా తినివేస్తుంది. మరియు ప్రపంచము ఒక పెద్ద పందుల దొడ్డియై యున్నది. నీవు చిలకరింపు బాప్తిస్మము పొందుటకాదు, నీవు నీళ్ళక్రింద ముంచబడుటకాదు– అది చనిపోవుటయే, ఒక జన్మగా లెక్కించబడుతుంది! అవును నీవంటావు, నేను దానికి పరిమళమైన గడ్డిని ఆహారముగా ఇచ్చాను. నేను దానికి గొర్రెపిల్లల ఆహారమును పెట్టాను. నీవు కోరిన దేనితో దానికి ఆహారము పెట్టినను లెక్కకాదు. తె॥త॥ దారుడు. అది ఇంకనూ పందిగానే మిగిలియుంటుంది, అంతవరకే. ఎందుచేత? అది దాని స్వభావముతో ఒక పందియైయున్నది.

నీవు లోకమును ప్రేమించినట్లైతే, లోకకార్యములను చేసినట్లైతే, నీవు ఇంకనూ ఒక పందివై యున్నావు. దేవుని యొక్క శక్తి ద్వారా మాత్రమే నీయొక్క ఆత్మ మారగలదు. ఒక పందిగా చనిపొమ్ము, నీయొక్క మురికి అలవాట్లను వేదికపై యుంచుము, నిన్ను నీవు దేవునియొక్క బలిపీఠముపై యుంచుకొని, దేవునియొక్క బలిఅర్పణగా మారుము. దేవుని యొక్క తీర్పు అగ్నిని క్రిందికి దిగిరానిమ్ము, మరియు ఒక పందిగాయున్న నిన్ను దహింపనిమ్ము, మరియు నీ నుండి, క్రొత్త జన్మ ద్వారా, ఒక గొర్రెపిల్లను తయారుచేయనిమ్ము. అప్పుడు నీవు ఇక ఎంతమాత్రము మురికిని తినవు, దానిని ఎంతమాత్రము అరిగించుకొనలేవు. నీవు పంది నుండి ఒక గొర్రెపిల్లను తయారుచేయలేవు;సరిగ్గా చెప్పుచున్నాను; అది ఒక గొర్రెపిల్లయై యున్నది. ఒక సిద్ధాంతమునుబట్టి లేక కొన్ని ఉద్రేకములనుబట్టి ఒక క్రైస్తవుడిగా పిలువబడి నట్లైతే, “దేవునికి మహిమ! నేను ఆత్మలో రాత్రంతయూ నాట్యము చేసియున్నాను, నేను భాషలతో మాట్లాడియున్నాను. నేను అనేక విధానములలో అనుభవమును కలిగి

యున్నాను. అని అన్నట్లైతే, నీతో నేను చెప్పునదేమనగా, ప్రభువైన యేసుక్రీస్తు నామములో నీటిబాప్తిస్మము, దైవత్వమునుగూర్చి, సర్పసంతానము మరియు ఇతర విషయములనుగూర్చి నాతో తర్కించ "వద్దు..." నా యొద్దకు రమ్ము. ఓ చిన్న పంది, నీవు దానికంటే ఎక్కువ ఏమీకాదు!

ప్రభువు మాట్లాడుచున్నాడు, "నా గొర్రెలు నా స్వరము వినును!" నేను నూటికి నూరుశాతము తిరిగి జన్మించిన క్రైస్తవుని గూర్చి మట్లాడుచున్నాను. సత్యవాక్యము ద్వారా దేవుని యొక్క ఆత్మతో జన్మించినవారు, అక్షయమైన వాక్యము ద్వారా (1 పేతురు 1:23బీ ఎఫెసీ 1:13–14), వారియొక్క జీవితములో పరలోకపు మంచుచుక్కలు కలిగినవారు. "నీవు తప్పక ఉన్నిని ఉత్పత్తిచేయాలి!", అని నీవు గొర్రెలకు చెప్పనవసరము లేదు. "అదే ఈ దినమున పెంతికొస్తు ప్రజలతో మరియు క్రైస్తవ్యమంతటితో వచ్చిన ఇబ్బందియై యున్నది. వారు దేనినో ఉత్పత్తిచేయుటకు ప్రయత్నము చేయుచున్నారు. ఒక గొర్రె ఉన్నని ఉత్పత్తి చేయవలసినదిగా అడుగ వలసిన అవసరములేదు, అయితే సాధారణముగానే అది ఉన్నిని కలిగి యుంటుంది. నీవును ఆత్మయొక్క ఫలమును ధరిస్తావు (గలతీ 5:22), ఆయన – వాగ్దాన వాక్యము, సరియైన సిద్ధాంతము, అది దానంతట అదే నివశిస్తుంది. క్రొత్త జన్మ అనుభవాన్ని పొందండి, అది దానికై అది సంభవిస్తుంది! నీవు అడుగనవసరములేదు; "నేను రాత్రి అంతయూ చదవాలా, టేపులను విని చదవాలా, నేను ఇది లేక అది చేయాలా, లేక ఇక్కడ లేక అక్కడ సంఘములో చేరాలా? నేను ఈ సిద్ధాంతములగుండా వెళ్ళాలా, పాపపరిహారములను చెల్లిస్తూ యుండాలా లేదు! కేవలము చనిపొమ్ము మరలా తిరిగి జన్మించుము! అది అంతే. అది తప్పక లోపటనుండి రావాలి, అప్పుడు బయట దానిపట్ల అదే శ్రద్ధవహిస్తుంది. ఈ పాప శరీరము అంతరంగములోని మనిషికి ఎక్కువగా నురి ఎక్కువగా లోబడవలసియున్నది. చిలకరింపు ద్వారా లేక నీళ్ళతో కడుగబడుటద్వారా అది పనిచేయదు. అదేవిధముగా నీవు ఒకపందిని, ఒక గొర్రెపిల్లగా మార్చలేవు, అయితే ఎవరైనా గొర్రెపిల్ల స్వభావమును కలిగియున్నప్పుడు, అతడు ఎన్నడూ తిరిగి ఒక పందిగా మారదు.

నీవు గొర్రెపిల్ల యొక్క స్వభావమును కలిగియున్నట్లైతే, దాని భావము, అది వాక్యము యొక్క స్వభావము, అప్పుడు నీవు ఏ సమయములోనైనా వాక్యమును

స్వీకరిస్తావు. వాక్యము దేవుడై యున్నాడు (యోహాను 1:1-5; 14-16), మరియు వాక్యమైన-క్రీస్తు-నీలో యున్నాడు. మీరు దేవునియొక్క కుమారులుగా మరియు కుమార్తెలుగా మారియున్నారు, అబ్రహాము యొక్క సంతానము. ఆయన యొక్క సంతానము, మరియు నీవు ఆయన వాక్యమును నమ్ముతావు (గలతీ 3:7-9, 29),

నీవు ఇంకనూ ఈ లోకపోకడను ఈ లోకము యొక్క కాలములను దాని మార్గములో ప్రేమిస్తున్నట్లైతే, నీవు మోసపోయావు (1 యోహాను 2:15-17). నీ అర్పణ యింకనూ అంగీకరించబడలేదు, అప్పుడు నీ పేరును ఇంకా మార్పుచెంది యుండలేదు. ఇప్పుడు తిరిగి జన్మించుట అనగా భావము ఏమిటో నీకు తెలిసినదా? నీ పేరు మార్చబడియున్నది మరియు నీవు నూతనసృష్టిగా మారావు (2 కొరింథీ 5:17), మొదటగా నీవు చనిపోవాలి, అప్పుడు తిరిగి జన్మించాలి. దేవుడు నీయొక్క తండ్రియై యున్నట్లైతే, నీవు దేవుని యొక్క కుటుంబములోనికి జన్మించియున్నావు. అప్పుడు నీవు దేవునియొక్క కార్యముల కొరకు ఎదురు చూస్తావు. అప్పుడు నీవు పైనున్న వాటిని గూర్చి జాగ్రత్తగా ఆలోచనచేస్తావు, భూమిమీద యున్న వాటిని గూర్చికాదు (కొలస్సీ 3:1-3), అప్పుడు నీవు ఒక దేవుని బిడ్డవై యున్నావు, మరియు నీ స్వభావము దేవుని స్వభావమై యున్నది. అది ఎంత పరలోక సంబంధముగా యుంటుందో, నీవు కీర్తనలు 23వ అధ్యాయాన్ని వ్యక్తిగతముగా అనుభవిస్తావు:

"యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు పచ్చికగలచోట్లను ఆయన నన్ను పరుండ జేయుచున్నాడు. శాంతికరమైన జలములయొద్దకు నన్ను నడిపించు చున్నాడు. తన నామమును బట్టి నీతిమార్గములలో నన్ను నడిపించు చున్నాడు".

ఆ ప్రశస్తమైన అంత్యకాలవర్తమానము నిలువచేయబడిన ఆహారమని మనకు తెలుసు, అది గొర్రెపిల్లలకు మాత్రమే ఇవ్వబడుతుంది. అది వారికొరకు మాత్రమే, గొర్రెపిల్లలు మాత్రమే దానిని తీసుకొనగలవు. ఈ ఆహారము ద్వారా, బయలు పర్చబడిన దేవుని వాక్యము, ద్వారా వారు బలవంతులుగా మారతారు, అంతరంగ పురుషునిలో వారు చక్కగా యుంటారు, మరియు ఇష్టమైన ఉన్నిని ధరిస్తారు- యేసుక్రీస్తు వారియొక్క సద్గుణములు (2 పేతురు 1:3-11 మరియు 1 పేతురు 2:9-10). దేవుని యొక్క వాక్యము ఆయన యొక్క వాక్యవధువులో మరలా శరీరధారియైనది.

నిజమైన గొర్రెపిల్లలు మాత్రమే గొర్రెపిల్ల పెండ్లివిందు నొద్ద యుంటారు, ఏలయనగా పెండ్లికుమారుడు దేవుని గొర్రెపిల్లయై యున్నాడు, మరియు మనము ఆయనలో భాగమై యున్నాము.

"గొర్రెపిల్ల పెండ్లి విందుకు పిలువబడినవారు ధన్యులని వ్రాయుము, మరియు ఈ మాటలు దేవుని యదార్థమైన మాటలని నాతో చెప్పెను" (ప్రకటన 19:6-9).

దేవుని గొర్రెలకు లేమి లేదు, వారు పచ్చికబయళ్ళ వద్ద మరియు శాంతికరమైన జలములయొద్ద పరుండెదరు. వారు విశ్రాంతి తీసుకొనుచూ, బస చేయుచూ మహోన్నతుని నీడ క్రింద సర్వోన్నతుని చాటున వారు విశ్రమించెదరు (కీర్తన 91). యేసుక్రీస్తువారు ఎ మంచి కాపరియై యున్నాడని మనము ఎరుగుదుము. ఆయన తన గొర్రెలు కొరకు తన ప్రాణము పెట్టెను (యోహాను 10:11-18), తోడేలును దూరముగా తోలేపని అది గొర్రెయొక్క పనికాదు. అది గొర్రెలకాపరి యొక్క పనియై యున్నది. అయితే గొర్రెలు తప్పక సురక్షితముగా ఉండుటకుగాను కాపరియొక్క క్రమములో వుండవలసియున్నది. మన సురక్షితమైన దారి క్రీస్తులో యున్నది, మరియు క్రీస్తు వాక్యమై యున్నాడు. అదే మన సురక్షితమైన దారియై యున్నది నిజానికి దెయ్యము ఒక చురుకైన మోసగించుపక్షియై యున్నాడు. వారెన్నడైనా ప్రారంభించకముందు వాడు దానిని తెలసుకొని అన్నిటినీ క్రిందకు తన్నివేయును, వాడు దీనిని తెలుసుకుంటాడు, మరియు వాడిని పడవేయు ఒకే ఒక కార్యము ఏమనగా క్రీస్తుపై అనుకొనుటయే, నిన్ను నీవు తగ్గించుకొని, నీపై ఆయనను నాయకత్వము చేయనిమ్ము. నీవు ఎన్నడూ దానిని మరొక విధానములో చేయలేవు.

అందుచేత మనలను మనము పరీక్షించుకొనవలసియున్నది, మనము దేవుని యొక్క గొర్రెపిల్లలమైతే పావురము- దేవుని యొక్క ఆత్మ మనలను నడిపిస్తాడు, మనము కనీసము చిన్నవారమైననూ, క్రొత్తగా జన్మించిన గొర్రెలమైననూ ఎంతో బలహీనంగా మరియు ఉన్ని కలిగియుండకపోయిననూ, మనము ఎదుగుతున్న దశలో వున్ననూ, మనమందరము కృపలోనూ, మన ప్రభవునకు, రక్షకుడైన యేసుక్రీస్తును గూర్చిన జ్ఞానములోను మనమందరము ఎదుగుదుము (2 పేతురు 3:18). మన సొంత ప్రయత్నములు లేకుండానే గొర్రెపిల్ల యొక్క ఉన్ని ఎదుగు

విధానములోనే, దేవుని సద్గుణములు మనలో ఎదుగుతాయి. గొర్రెపిల్ల యొక్క పరలోక స్వభావము మనలో యున్నది, మనము మార్పుచెంది యున్నాము, సమస్తమును చేయుటకు సిద్ధపడినవారమై మనము రూపాంతరము చెందియున్నాము. మనము దానిని చేయాలని ఆయన కోరుచున్నాడు. ఎందుచేత? కారణము మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తును మనము ప్రేమించుచున్నాము. అదేమనగా ఆయనయొక్క పూర్తి వాక్యమునకు అవును అని చెప్పుచూ మరియు సంతోషంగా దానిని చేయుటకు సిద్ధముగా వున్నాము, ఆయనయొక్క గొప్ప అంతయు లేని ప్రేమ మన హృదయమును బద్దలుచేసి యున్నది. ఆయన యొక్క ప్రేమ కారణమును బట్టి, ఆయన యొక్క ఆత్మనుబట్టి ఈ తలరాయి–ఈ ప్రేరణ మనము ఒక దేహముగా ఆయనతో, మన శిరస్సుతో ఐక్యము చేయబడతాము.

ఇప్పుడు గొర్రెపిల్ల మరియు పావురమును గూర్చిన గుణశీలమును గూర్చి మరి ఎక్కువగా చూద్దాము...

అతి దీనమైన మరియు అతి మాధుర్యమైన ఒక గొర్రెపిల్ల కంటే అక్కడ ఏదియు లేదు. అతి నిష్కపటమైనది, అది తన్నుతాను ప్రకటించుకొనలేదు. అది తలబిరుసుగా వుండదు, అది స్నేహపూర్వకమైన మరియు ఒక దీనత్వముతో యున్న జీవియై యున్నది. మరియు దేవుడు క్రీస్తును లోకమునకు ప్రాతినిధ్యమువహిస్తూ చూపగోరినపుడు, ఆయన ఒక గొర్రెపిల్లగా తన్నుతాను ప్రాతినిధ్యమువహించెను. యేసు, ఒక గొర్రెపిల్లగా తానే దేవుడై యున్నాడు, "ఇదిగో లోకపాపములను మోసుకొనబోవు దేవుని గొర్రెపిల్ల" (యోహాను 1:29).

గొర్రెపిల్ల అను మాటనుండి వచ్చు ఏ గొప్ప భావమూ లేదు. ఒక గొర్రెపిల్ల తప్పి పోయినపుడు అది నిస్సహాయముగా తప్పిపోతుంది, ఏలయనగా ఒక గొర్రె దానియొక్క మార్గమును తిరిగి కనుగొనలేదు. ఆ కారణమును బట్టియే, ఒక మేక గొర్రెను మరణమునకు నడిపిస్తుంది అక్కడ మనమునూ మన మార్గమును కనుగొను అవకాశములేదు, దానిని చేయుటకు ఒకే ఒక అవకాశము వున్నది, అదేమనగా మనలను మనము ఆ గొప్ప కాపరికి అప్పగించుకొనుటయే, మరియు అప్పుడు ఆయన యేసుక్రీస్తు; పరిశుద్ధాత్ముడు. మన నడుపుదలను చేపడతాడు. అదియు

గాక గొఱ్ఱెపిల్ల ఇష్టపూర్వకముగా దాని హక్కులను వదులుకుంటుంది. మరియు దానియొక్క ఉన్నిని విడిచిపెడుతుంది, మనము గొఱ్ఱెపిల్లలవలె వుండాలని దేవుడు కోరుకొనుచున్నాడు. అయితే తరచుగా మనము మన హక్కులను వదులుకొనుటకు ఇష్టపడము కానీ పావురము చేత మనము నడిపించబడుటకుగాను మనము ఒక గొఱ్ఱెపిల్లగాయుండుటకు బాధ్యులమైయున్నాము (రోమా 8:14). కానీ మనుషులమైన మనము మన హక్కులను ఎ కోరుకొంటాము. మనము ఆలోచించి అది సరిగానే యున్నదని తలంచేదానిని మనము చేయాలనుకొంటాము. అప్పుడు మనము తలబిరుసు గలవారముగా, భిన్నమైవారముగా, శతృత్వముగా, ఒక అనుకరణము చేయువానిగా మనము కోపడుచూ మరియు స్వార్థమును లోపలకు రానిస్తాము. అయితే ఒకసారి ఒక క్రైస్తవుని మార్గమును నీవు దాటగానే, అతడు ఒక గొఱ్ఱెపిల్లో లేక ఒక మేకో నీవు కనుగొంటావు. నీవు అతనిగుండా దాటివచ్చినపుడు అతడు ఏమైయున్నాడో నీవు కనుగొంటావు....

పావురము–పరిశుద్ధాత్మ–గొఱ్ఱెపిల్లయొద్దకు గాక మరే స్థలమునకు వెళ్ళదు. అది ఒక నెమ్మదిగా యున్న గొఱ్ఱెపిల్లయై యున్నది. చట్టబద్ధమైన సొంతహక్కులు ఏమియూ నీకు లేవు! నీవు కలిగియున్న ఒకే ఒక హక్కు ఏమనగా ఈ క్షణము నుండి నీ సొంత చిత్తమును వదులుకొని దేవునివైపు తిరుగుము, అప్పుడు దేవుడు నీ నడుపుదలను తీసుకొనును. అది సత్యము, నీవు తప్పక పరిశుద్ధాత్మ ద్వారా నడుపబడవలెను మరియు పరిశుద్ధాత్మ ద్వారా నడుపబడు ఒకే ఒక మార్గము ఏమనగా చాలా ఎరిగినవారమై యుండక దీనులుగా మిగిలి యుండుటయే, ఓ, నీవంటావు నాకెన్నో తెలుసు, నాకు గ్రంధములు అన్నీ తెలుసు, నాకు జవాబులన్నీ తెలుసు, హెబ్రీ మరియు గ్రీకుభాష అంతా నాకు తెలుసు... మరియు అప్పుడు పావురమునకు నీలో ఏ చోటూ లేదు. నీవు సమస్తమును ఎరుగుదువు, అందుచేత పావురము నిన్ను నడుపలేదు, ఏలయనగా నీవు బాగుగా తెలిసినవాడివై యున్నావు, గొఱ్ఱెపిల్ల ఏదో తెలిసియున్నదానిగా చెప్పుకొనదు, అంతేగాక దానిని నడిపించుటకు మరొకరు కావాలి!!.

పరిశుద్ధాత్మచేత నీవు నడిపింపబడునట్లుగా నీవు లోకమునకు ఒక వెర్రివాడివి కమ్ము. ఒక గొఱ్ఱెపిల్లగా మారుటకు మనము మన హక్కులను వదిలివేసికొన్నపుడు

ఎలాటి సమాధానకరమైన దినము మనముందు బద్దలవునో! ఒక గొర్రెపిల్లగా యుండుటకు తిరిగి రమ్ము, స్నేహముగా మారుటకు తిరిగి రమ్ము, ఏమియు ఎరుగనివాడివిగా యుండుటకు తిరిగిరమ్ము, క్రీస్తుకు మాత్రమే నిన్ను నీవు స్వాధీన పర్చుకొనుటకు తిరిగిరమ్ము! దేనిని తెలుసుకొనుటకు ప్రయత్నము చేయవద్దు. కేవలము దీనులుగా తగ్గించుకొని నెమ్మదిగా నడువుము, మరియు అప్పుడు నిన్ను పరిశుద్ధాత్ముడు నడిపిస్తాడు. స్నేహపూర్వకముగా కేవలము ఒక గొర్రెపిల్లగా మారుము! నీవు ఒక గొర్రెపిల్లగా మారినప్పుడు పరిశుద్ధాత్ముడు తిన్నగా క్రిందకు దిగివస్తాడు, కానీ నీవు తప్పు ఆలోచనలు మరియు తప్పు ఉద్దేశములు కలిగియున్నట్లైతే నీవు నీయొక్క సొంతమార్గమున కోరుకొన్నట్లయితే మరియు నీ మార్గమును వదులుకొనుటకు నీవు ఇష్టపడకపోయినట్లైతే, అప్పుడు పరిశుద్ధాత్ముడు ఎన్నడూ రాదు. ఏలయనగా తిరుగుబాటు చేయుట సోదె చెప్పుట అను పాపముతో సమానము. మూర్ఖతను అగుపర్చుట మాయా విగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము. (1 సమూయేలు 15:23).

మనము మర్చిపోరాదు... పావురము, పరిశుద్ధాత్ముడు, దేవునియొక్క ప్రేమ, తలరాయి, తనకుతాను, నిత్యత్వము అంతటా ఒక గొర్రెపిల్ల యొక్క స్వభావముతోనే నివశించుటకు దిగివస్తుంది.

Reference:

[1] "The Godhead Explained", par. 114.
[2] "Questions & Answers" (23.8.1964), COD Bookll, pg. 100-““‘103.
[3] "The Third Exodus" par. 238, 239, 301, 310, 326.
[4] "The Name of Jesus" pg.28.
[5] "God Hidden And Revealed In Simplicity" pg.22.
[6] "Token", par. 57-67.
[7] "The Anointed Ones At The End Time", par. 182, 186, 211.
[8] "How Can I Overcome?" par. 43.
[9] "Is Your Life Worthy of The Gospel?", pg.13.
[10] "You Must Born Again" pg. 24, 27, 28, 34, 35, 37.
[11] "The Revelation of The Seven Seals", pg. 346.
[12] "The Lamb And The Dove"

Spiritual Building Stone No. 46 from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany, There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P., Pin-521 230
Cell: 96033 51718.

(First Print October 2015, 1000 coples)